# Talking about One's Educational Background

- స్కూలు చదువు ఎక్కడ సాగిందో చెప్పడం...

స్కూలు చదువుని "school education" లేదా "schooling" అని అంటాం. స్కూలు చదువు ఎక్కడో చెప్పడానికి "I had schooling/school education in Kakinada" లేదా "I completed schooling/ school education" in Kakinada" అని చెప్పొచ్చు.

**Error while telling about where one completed one's education:**
I was completed school education in Kakinada. **(wrong)**
I completed school education in Kakinada. **(correct)**

**Reason:** చదువుని ఫలాన ప్రాంతంలో పూర్తి చేశామని చెప్పడానికి ఈ వాక్యంలో వాడిన "completed" అనేది second form of the verb. దీనికి ముందు "was" ని వాడకూడదు.

- ప్రాథమిక విద్య ఎక్కడ సాగిందో చెప్పడం...

"Primary education" లేదా "elementary education" అనే పదాలకి ప్రాథమిక విద్య అని అర్థం. ప్రాథమిక విద్య ఎక్కడ సాగిందో చెప్పడానికి "I completed primary education in Guntur" లేదా "I had elementary education in Guntur" అని చెప్పొచ్చు.

**Error while telling about where one had one primary education:**
I have primary education in Guntur. **(w)**
I had primary education in Guntur. **(c)**

**Reason:** ప్రాథమిక విద్య గతంలో పూర్తి చేశాం కాబట్టి "had" ని వాడాలి "have" ని వాడకూడదు.

- ఎక్కడ చదివామో చెప్పడం

"I had my high school education in Nellore" అని చెప్పొచ్చు.

**Error while telling about where one had one's high school studies:**
I had completed my high school studies in Nellore. **(w)**
I had my high school studies in Nellore. **(c)**

**Reason:** "had" తో third form of the verb ని వాక్యంలో వాడినప్పుడు ఆ వాక్యంలో రెండు భాగాలుండాలి. ఆ రెండు క్రియల్లో ఏది ముందు, ఏది తర్వాత జరిగిందో చెప్పడానికి "before" లేదా "after" ని వాడాలి. **Eg:** I had completed high school education before I shifted to Guntur.

- ఏ స్కూల్లో చదివామో చెప్పడం...

"I studied in Srividhya school" అని చెప్పొచ్చు. "The school in which I studied is in Guntur" అని కూడ చెప్పొచ్చు.

**Error while telling about which school one studied in:**
The school in which I studied was located in Guntur. **(w)**
The school in which I studied is located in Guntur. **(c)**

**Reason:** మనం చదివిన స్కూలు ఇప్పటికీ అక్కడే ఉంటే "is" ని వాడాలి.

• స్కూల్ హాస్టల్‌లో ఉండి చదివామని చెప్పడం...

"I stayed in the school hostel" అని చెప్పొచ్చు.

**Error while telling about how far one's native place is:**

I lived in the school hostel. **(w)**

I stayed in the school hostel. **(c)**

**Reason:** "live" అంటే ఒక చోట నివసించడం. హాస్టల్‌లో ఉండడాన్ని గురించి చెప్పేటప్పుడు "stay" అనే పదాన్ని వాడాలి.

• స్కూల్లో సరిగా చదవలేక పోవడానికి కారణం చెప్పడం...

"I couldn't study well when I was in school because I had health problems" అని చెప్పొచ్చు.

I couldn't study well when I was in school why because I had health problems. **(w)**

I couldn't study well when I was in school because I had health problems. **(c)**

**Reason:** ఒక పనిచేయకపోవడానికి కారణం చెప్పేట ప్పుడు "because" అనే పదాన్ని వాడాలి. ఈ పదంతో "why" ని కలిపి వాడకూడదు.

• పాటల పోటీల్లో పాల్గొనేవాళ్లమని చెప్పడం...

"I used to participate in singing competitions when I was in school" అని చెప్పొచ్చు.

**Error while telling about one's participation in competetions when one was in school:**

I was participate in singing competitions when I was in school. **(w)**

I used to participate in singing competitions when I was in school. **(c)**

**Reason:** ఒకప్పుడు ఒక పనిని చేసేవాళ్లమని చెప్పడానికి "used to అనే పదాన్ని వాడాలి. ఒకప్పుడు పాటల పోటీల్లో పాల్గొన్నాం అని చెప్పడానికి "participated" అనే second form of the verb ని వాడాలి, దీనికి ముందు "was" ని వాడకూడదు.

• స్కూల్ రోజుల్లో ఎలా చదివే వాళ్లమో చెప్పడం...

"I was good at studies when I was in school" అని చెప్పొచ్చు.

**Error while telling about how well one studied when one was in school:**

I was good at studies when I am in school. **(w)**

I was good at studies when I was in school. **(c)**

**Reason:** స్కూల్‌లో ఉన్నప్పుడు ఎలా చదివేవాళ్లం అనేది past tense కాబట్టి వాక్యంలో "was" ని వాడాలి "am" ని వాడకూడదు.

• చిన్నప్పుడు ట్యూషన్‌కి వెళ్లేవాళ్లమని చెప్పడం...

"I used to attend tuition classes when I was in school" అని చెప్పొచ్చు.

**Error while telling about whether one attended tuition classes when one was young:**

I used to attended tuition classes when I was in school. **(w)**

I used to attend tuition classes when I was in school. **(c)**

**Reason:** "used to" అనే పదానికి ఒకప్పుడు ఒక పనిని చేసేవాళ్లమని అర్థం. దీనిని వాడినప్పుడు దీని తర్వాత first form of the verb ని వాడాలి.

- టెన్త్ క్లాస్ ఎప్పుడు పూర్తి చేశామో చెప్పడం...

"I completed X std in 2003" అని చెప్పొచ్చు లేదా "I passed X std in 2003" అని కూడా చెప్పొచ్చు.

**Error while telling about when one completed X std:**
I have been completed X std in 2003. **(w)**
I completed X std in 2003. **(c)**

**Reason:** ఒక పనిని ఎప్పుడు పూర్తి చేశామో చెప్పడానికి second form of the verb ని వాడాలి. "have been completed" అనేది passive voice లో ఒక పని పూర్తి అయింది అని చెప్పడానికి వాడేది.

- ఇంటర్మీడియెట్ ఎప్పుడు పాస్ అయ్యామో చెప్పడం..

"I passed/ completed intermediate in 2002" అని చెప్పొచ్చు.

**Error while telling about when one passed intermediate:**
I passed away intermediate in 2002. **(w)**
I passed intermediate in 2002. **(c)**

**Reason:** "passed away" అంటే చనిపోవడం. చదువులో ఉత్తీర్ణత పొందామని చెప్పడానికి "passed" అనే పదాన్ని వాడాలి.

- ఇంటర్‌లో ఏ సబ్జెక్ట్ తీసుకున్నామో చెప్పడం...

"I chose/opted for MPC in intermediate" అని చెప్పొచ్చు.

**Error while telling about which stream one chose in intermediate:**
I choose MPC in intermediate. **(w)**
I chose MPC in intermediate. **(c)**

**Reason:** ఇంటర్మీడియెట్‌లో ఏ సబ్జెక్ట్స్ ఎన్నుకున్నామనేది past tense కాబట్టి "chose" అనే second form of the verb ని వాడాలి.

- ఇంటర్‌లో పొందిన పర్సెంటేజ్ చెప్పడం...

పొందామని చెప్పడానికి "scored" లేదా "secured" లేదా "got" అనే పదాలను వాడవచ్చు. ఇంటర్మీడియెట్‌లో ఎన్ని మార్కులు/పర్సెంటేజ్ సాధించామో చెప్పడానికి "I scored/got/secured 450marks/ 65% in intermediate.

**Error while telling about how many marks one got in intermediate:**
I scored 450 marks from intermediate. **(w)**
I scored 450 marks in intermediate. **(c)**

**Reason:**ఇంటర్మీడియెట్‌లో ఎన్ని మార్కులు పొందామో చెప్పడానికి "in" ని వాడాలి "from" ని వాడకూడదు.

• డిగ్రీ, పీజీ ఎప్పుడు చేశామో చెప్పడం...

"I completed graduation/post graduation in 2001" అని చెప్పొచ్చు.

**Error while telling about when one completed graduation/post graduation:**

I completed graduation since 2001. **(w)**

I completed graduation in 2001. **(c)**

**Reason:** ఏ సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశామో చెప్పడానికి ఆ సంవత్సరానికి ముందు "in" ని వాడాలి. "since" అంటే నుంచి అని అర్థం వస్తుంది.

• ఏం చదివామో చెప్పడం...

"I have completed graduation/post graduation in Science" అని చెప్పొచ్చు. "I am a graduate /post graduate in science" అని కూడా చెప్పొచ్చు.

**Error while telling about one's qualification:**

I have completed post graduation in 2009. **(w)**

I completed post graduation in 2009. **(c)**

**Reason:** వాక్యంలో "have" లేదా "has" ని third form verb తో వాడినప్పుడు ఆ వాక్యంలో ఎప్పుడు ఆ పనిని చేశామనే సమయాన్ని తెలియపరచకూడదు.

• చదువు గురించి ఇతరులను ప్రశ్నించడం...

1. Where did you have your schooling?
   I had my schooling in _____.
   I completed my school education in _____.
2. Where did you have your primary education?
   I had my primary education in _____.
   I studied primary in _____.
3. Where did you have your high school studies?
   I had my high school studies in _____.
   I studied high school in _____.
4. In which school did you study?
   I studied in _____ school.
   The school which I studied is located in _____.
5. Did you study in a residential school or as a day scholar?
   I studied in a boarding school.
   I stayed in the school hostel.
6. Where did you do most of your schooling?
   I had most of my schooling in _____.
   I had my primary education in _____ but high school in _____.
7. Were you good at extra curricular activities when you were in school?
   I was good at extra curricular activities when I was in school.
   I used to participate in _____ competitions.

8. Were you good at studies when you were in school?
   I was good at studies when I was in school.
   I was a bright student when I was in school.
9. Did you attend tuition classes when you were in school?
   I used to attend tuition classes in the evenings.
   I never attended tuition classes throughout my schooling.
10. When did you complete X std?
    I completed X std in ____.
    I passed X in ____.
11. Where did you study intermediate?
    I studied intermediate in ____.
    I passed intermediate from ____.
12. Which stream did you choose in intermediate?
    I chose ____ in intermediate.
    I opted for ____ in intermediate.
13. How much percentage did you score in intermediate?
    I scored ____ marks in intermediate.
    I secured/got ____ percentage in intermediate.
14. In which college did you study graduation?
    I completed graduation in ____from ____.
    I completed graduation in ____.
15. May I know your qualification please?
    I have completed post graduation in ____.
    I am a post graduate in ____.

*-English Academy*

SAKSHI